మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
22 నవంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

కేబుల్ న్యూస్ ఛానళ్ల రిపోర్టర్ల లకు తక్షణమే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి.

- డిపిఆర్ఓకి టీజేఎఫ్ వినతి
- సానుకూలంగా స్పందించిన డీపీఆర్ఓ.
- త్వరలోనే కార్డులు మంజూరు చేస్తామని హామీ.

ఖమ్మం,నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.

కేబుల్ న్యూస్ ఛానళ్లలో విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్లకు తక్షణమే అక్రెడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు, సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి గౌస్ పాషా ను కోరారు. ఈ మేరకు ఆయన నీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కేబుల్ న్యూస్ ఛానళ్ల రిపోర్టర్లకు ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని టీజేఎఫ్ నాయకులు డీపీఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా జిల్లాల్లో అమలవుతున్న విధానాన్ని పరిగణనలోకి తీసుకుని, తమ జిల్లాలోనూ అర్హత కలిగిన రిపోర్టర్లకు తక్షణమే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. వారితో పాటు శాటిలైట్ చానల్ లో విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్ల దరఖాస్తుల సైతం పెండింగ్‌లో





ఉండటంతో సంబంధిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అక్రెడిటేషన్ కార్డుల జారీతో పాటు ఇటీవల అక్రెడిటేషన్ కార్డులు పొందిన ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు సైతం తక్షణమే మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు సంబంధించి హెల్త్ కార్డులు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.టీజేఎఫ్ నాయకులు లేవనెత్తిన అంశాలపై డీపీఆర్ఓ సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న అక్రెడిటేషన్ కార్డుల మంజూరుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.డీపీఆర్వో నీ కలిసిన వారిలో ఎలెక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి , జిల్లా నాయకులు వనం నాగయ్య, శ్రీధర్ శర్మ, కొమెర వెంకటేశ్వర్లు.కెవి, మందా మోహన్, మందుల ఉపేందర్, పిన్నెల్లి శ్రీనివాస్,సతీష్ కూరపాటి నరేష్ , మస్తాన్, ముక్కంటి, పెంటి వెంకటేశ్వర్లు, కిరణ్మయి,సంపత్ కుమార్ నాగ శేఖర్.మధు, శ్రీను,కేబుల్ చానల్ రిపోర్టర్లు నరసింహ, మోహన్, ఉపేందర్, శ్రీనివాస్,రమేష్, నరసింహారావు, అనిల్ కుమార్, లింగయ్య,భద్రం, గోపాల కృష్ణ, ఏ.సతీష్, ప్రభాకర్, మధు, జమలయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శత వసంతాల శాంతినగర్ హైస్కూల్‌తో నా అనుబంధం.

- మధుర జ్ఞాపకాల సమాహారం!
- విద్యాబుద్ధులు నేర్పిన గురువులు.
- పోరాట స్ఫూర్తిని నింపిన పాఠశాల.
- జీవితాంతం గుర్తుండిపోయే స్నేహబంధాలు..

ఖమ్మం,నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.

శాంతినగర్ హైస్కూల్‌తో నా అనుబంధం 1976--77 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతిలో చేరడంతో ప్రారంభమైంది. అంతకుముందు మోమినాన్ హైస్కూల్‌లో రెండేళ్లు, కొత్తగూడెం యూపీఎస్‌లో ఆరో తరగతి చదివాను. మా అన్నయ్య ఖమ్మంకు బదిలీ కావడంతో శాంతినగర్ హైస్కూల్‌లో చేరడం నా జీవితంలో ఒక మధురమైన మలుపుగా నిలిచిపోయింది.విశాలమైన ప్రాంగణం, రెండు వైపులా పెద్ద భవనాలు, సిమెంట్ రేకులతో నిర్మించిన విశాలమైన తరగతి గదులు, దృఢమైన చెక్క బల్లలు, క్రీడా మైదానాలు, సైకిల్ స్టాండ్‌తో ఆనాటి పాఠశాల ప్రత్యేకతను సంతరించుకుంది. వివిధ గ్రామాలు, హాస్టళ్ల నుంచి వందలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించేవారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నేను విద్యార్థి నాయకుడిగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నాను. ముఖ్యంగా పాఠశాల ఆవరణలోని టీటీసీని తొలగించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలని వారం రోజులపాటు నిరవధిక సమ్మె నిర్వహించాం. పోలీసుల అరెస్టులు, విద్యార్థుల ఐక్యపోరాటం అనంతరం అధికారులు స్పందించి టీటీసీని ఎన్ఎస్ కెనాల్‌కు తరలించడం మా విద్యార్థి ఉద్యమానికి గొప్ప విజయంగా నిలిచింది. 1978--79, 1979--80 విద్యా సంవత్సరాల్లో విద్యార్థి సంఘంలో జనరల్ సెక్రటరీగా, అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం గర్వకారణం.



జ్ఞానస్వరూప్ సార్, శాంతకుమారి మేడం, డి.ఎన్. చారి, మధుసూదన్ రావు, జక్కా సత్యం, శ్రీనివాస్ రెడ్డి తదితర గురువుల సేవలు మరువలేనివి. వారు అందించిన విద్య, క్రమశిక్షణ, ప్రోత్సాహం జీవితానికి పునాదులయ్యాయి. 2023 అక్టోబర్ 1న సుమారు 500 మంది పూర్వ విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం మధురానుభూతిని మిగిల్చింది. 1923లో మల్టీపర్పస్ హైస్కూల్‌గా ప్రారంభమైన ఈ విద్యాసంస్థ శతాబ్ది ఉత్సవాలు 2026 నవంబర్ 29న నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణం. ఈ వేడుకల నిర్వహణకు కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు సీహెచ్ కృపానందం, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకఅభినందనలు.శాంతినగర్ హైస్కూల్ కేవలం చదువుల బడి కాదు మా జీవితాలకు దిశానిర్దేశం చేసిన దేవాలయం. ఈ చారిత్రాత్మక శతాబ్ది వేడుకల్లో పూర్వ విద్యార్థులందరూ పాల్గొని మన అనుబంధాన్ని చాటుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.మీ మిత్రుడు,బొగా గిరి శాంతినగర్ హైస్కూల్ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి 1978--80 ూూ= జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం
సెక్రటరీ చైర్మన్ 1981--83 ఖమ్మం.

ఖమ్మం నగరంలో మూడు ప్రాంతాల్లో అక్రమ ఆక్రమణల తొలగింపు

- రోడ్లు, నాలా ఆక్రమణలపై మున్సిపల్ అధికారుల చర్యలు

ఖమ్మం నవంబర్ 21 మీ వార్తబ్యూరో

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లు, నాలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం నగరంలోని మూడు ప్రాంతాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్డు, నిర్మాణాలను మున్సిపల్ అధికారులు పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో తొలగించారు.

1. మామిళ్లగూడెం స్టేషన్ రోడ్‌లో దారిలో అక్రమణ తొలగింపు

మామిళ్లగూడెం స్టేషన్ రోడ్‌లో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన అక్రమ షెడ్ ని మున్సిపల్ అధికారులు పోలీస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారంతో తొలగించారు.

2. నాగార్జున ఫంక్షన్ హాల్ సమీపంలో అక్రమ నిర్మాణం తొలగింపు

నాగార్జున ఫంక్షన్ హాల్ సమీపంలో నాలాను ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ చర్యలో పోలీస్, ఫైర్, డీఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

3. రిలయన్స్ ఫుట్‌వేర్ సమీపంలో ఆక్రమణ తొలగింపు
రిలయన్స్ ఫుట్‌వేర్ సమీపంలో నాలాను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు: ఏసీపీ ప్రసాద్, టీ పిఓ రోజా రెడ్డి, టీపీవో తేజస్విని, టౌన్ ప్లానింగ్ సిబ్బంది దివ్య, శశి, సంబంధిత మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు

చిన్న నాటి నుంచే పిల్లలకు శ్రమ, క్రమశిక్షణ నేర్పాలి.

- టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్.

కొత్తగూడెం నవంబర్ 22 మీ వార్త ఆర్ సి

చిన్న నాటి నుంచే కష్ట పడి చదువుకోని తల్లిదండ్రుల కలలు నేరవేర్చాలని, దేశ సేవకు సంసిద్ధం కావాలి అని కొత్తగూడెం కార్పోరేషన్ లోని రామవరం లో కల టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. స్కూల్ విద్యార్థులకు స్వీయ రక్షణ, నైతిక విలువల పెంపొందించే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు 12 వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో గల స్వర్ణ భారతి. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఆయన మాట్లాడుతూ,
నేటి కష్టమే రేపటి సుఖాలకు వారధి అని విద్యార్థులు ఏ రోజు పాఠాలు ఆ రోజే చదువుకోవాలి అని, సందేహాలు వస్తే భయపడకుండా టీచర్లను అడిగి తెలుసుకోవాలి అని అన్నారు.
మొబైల్ ఫోన్లలో గేమ్స్ ఆడరాదని, ఆడపిల్లలు మీ ఫోటోలను పరిచయం లేని వారికి పంపరాదన్నారు. బహుమతుల పేరుతో ఫేక్ మెసేజ్ లు పంపి ఓటిపి లు అడిగితే చెప్పరాదు అన్నారు.
సెల్ ఫోన్లు వినియోగించండి కాని బానిస కాకండి. చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో మంచి ఉన్నతంగా జీవించవచ్చు అన్నారు. మీ చుట్టుపక్కల జరిగే అసాంఘిక కార్యకలాపాలను గురించి పోలీసులకు తెలియజేయాలి అని, తద్వారా సమాజం లో శాంతి సామరస్యాలకు సహకరించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల గురించి, చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులకు చుట్టూ పక్కల ఉండే వారందరికీ అవగాహన కల్పించి నేర రహిత సమాజం



నిర్మించు కోవాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, రాములు, స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సల్మా జాఫర్, నాజియా సుల్తానా రుభీనా ఖాజా తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి విద్యార్థుల విహారయాత్ర



సత్తుపల్లి నవంబర్ 21 మీ వార్త టౌన్ రిపోర్టర్

నిరంతరం చదువులతో, పరీక్షలతో, వివిధ విద్యా కార్యక్రమాలతో బిజీగా గడిపిన విద్యార్థులకు కొంత ఆటవిడుపు, మానసిక ఉల్లాసం కల్పించాలనే ఉద్దేశంతో శనివారం విహారయాత్రను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాములేరు వద్ద ఉన్న గోదావరి జలాల ప్రాంతానికి విహారయాత్రగా వెళ్లారు.ప్రకృతి అందాల మధ్య, గోదావరి జలాల సోయగాలను ఆస్వాదిస్తూ విద్యార్థులు ఎంతో ఆనందంగాగడిపారు.ఆటపాటలు, కేరింతలు, నవ్వులు, సరదా సంభాషణలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. విద్యార్థులు ఉత్సాహంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రోజువారీ చదువుల ఒత్తిడికి కొంత విరామం లభించడంతో వారిలో నూతన ఉత్సాహం, ఉల్లాసం కనిపించాయి.ఈ విహారయాత్ర విద్యార్థుల్లో స్నేహభావం, ఐక్యత, పరస్పర సహకారం, బృంద స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విహారయాత్రను విజయవంతం చేశారు.

ఆంగ్ల వక్తృత్వ పోటీల్లో భూక్య మహతికి ద్వితీయ బహుమతి

- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక -- గ్రామస్తుల హర్షం





కారేపల్లినవంబర్ 21 మీ వార్త ప్రతినిధి:

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల టేకులపల్లి లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని భూక్య మహతి వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించింది.దుమ్ముగూడెం ఈఎంఆర్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా మూడు క్లస్టర్లుగా విభజించి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇందులో క్లస్టర్-2 స్థాయిలో భూక్య మహతి తన ఆంగ్ల వక్తృత్వ ప్రతిభను చాటుకుని ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా విద్యార్థిని భూక్య మహతిని ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన పాఠశాల ప్రిన్సిపల్ నిషాన్ కిష్ణావ్‌కు, విద్యార్థుల బృందానికి నాయకత్వం వహించిన ఉపాధ్యాయురాలు పారుల్ కథారియాకు మహతి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చిన్న వయస్సులోనే వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చాటుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భూక్య మహతి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సింగరేణి మండలంలో పర్యటించిన మనీషా మదన్ లాల్

కారేపల్లి నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి:



వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ తనయ మనిషా లక్ష్మి శనివారం కారేపల్లి మండలంలో పర్యటించారు. రేలకాయలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు గణితి ముత్యాలరావు గృహ ప్రవేశకార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పనితీరుతో ప్రజలలో వస్తున్న వ్యతిరేకత గురించి చర్చించారు. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచిన వారే నిజమైన నాయకులని అని అన్నారు. తన తండ్రి మదన్ లాల్ కార్యకర్తల వెంటే ఉండి వారి కష్ట సుఖాలలో పాలుపంచుకున్నారని, ఆదే బాటలో తాను నడుస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్, జైత్రతండ సర్పంచ్ బానోత్ మంగ చిన్న, బిఆర్ఎస్ నాయకులు గణితి సత్యనారాయణ, డొంకెన రవీందర్, మాలోత్ స్వామి, మణికొండ నాగేశ్వరావు, పాలిక వీరస్వామి, పేర్ని వెంకటేశ్వర్లు, శంకర్, జడల కళ్యాణ్, సోమందల నాగరాజు, గుగులోత్ జంకీలాల్, భూక్యా మధు, బావుసింగ్, పొడుగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అపర మేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తికి యంగ్ లీడర్‌షిప్ అవార్డు

నేలకొండపల్లి నవంబర్:21 మీ వార్త ఆర్ సి



నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన డా. గుగ్గిళ్ల దివ్యమూర్తికి ప్రతిష్ఠాత్మక యంగ్ లీడర్‌షిప్ అవార్డు లభించింది. ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన



కార్యక్రమంలో ఈ అవార్డును సంస్థ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్, రాజకీయ విశ్లేషకులు ఎర్రబెల్లి రజినీకాంత్ చేతుల మీదుగా దివ్యమూర్తి అందుకున్నారు.

దివ్యమూర్తి ప్రతిభాపాటవాలు, సాధించిన విజయాలు, వివిధ రంగాల్లో కనబరిచిన నైపుణ్యాలను గుర్తించి యంగ్ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనంతరం డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి మాట్లాడుతూ యంగ్ లీడర్‌షిప్ అవార్డు అందుకోవడం, తనను ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన ప్రతిభను గుర్తించి అవార్డుతో గౌరవించిన రైట్ ఛాయిస్ అకాడమీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు తనకు 88 అవార్డులు లభించగా, 151 వేదికలపై సన్మానాలు అందుకున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో చేకూరి చైతన్య, సహేల జావిద్, నల్లా రాకేష్ రెడ్డి, బ్రూస్ లీ, తాటిపల్లి సుధీర్, విజయ్ కలాం, తేజావత్ వెంకట్ నాయక్, భూక్య గౌతమి, పేరెల్లి శ్రీనివాస్, కే. చందు, చిట్ల కిషోర్ బాబు, వరికొల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరం



దమ్మపేట నవంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

దమ్మపేట మండలంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నాయకత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఒకరోజు నాయకత్వ శిక్షణ కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యదర్శి తెలంగాణ ఇన్‌ఛార్జి బి సుభాష్ యక్కర , తెలంగాణ చైర్మన్ మర్క రాజేంద్రప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. అలాగే జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ జూపల్లి కోదండ వెంకట రామారావు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నాయకత్వ లక్షణాలు గ్రామ పంచాయతీల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల బాధ్యతలు, గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు గ్రామస్థాయి నుంచి బలమైన నాయకత్వాన్ని తయారు చేయడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా నాయకులను తీర్చిదిద్దడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రముఖులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు ఉపసర్పంచులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ

నాగర్ కర్నూల్ కొల్లాపూర్‌లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ తగిలింది. మత్స్యకార దినోత్సవ బహిరంగ సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. మత్స్యకారులను రెండు వర్గాలుగా విడదీసి వేడుకలు నిర్వహిస్తారా అంటూ మంత్రిని మత్స్యకారులు నిలదీసారు. కల్వకోల్లో తన అనుచర మత్స్యకారులతో మంత్రి జూపల్లి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్ సభకు మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి హాజరు కాగానే నిరసన ఎదుర్కున్నారు. మంత్రి జూపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మత్స్యకారులు సభ నుంచి వెళ్లిపోయారు. వెళ్లిపోతున్న మత్స్యకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేసారు. పోలీసుల ప్రయత్నాలను పట్టించుకోకుండా అసహనం వ్యక్తం చేస్తూ మత్స్యకారులు వెళ్లిపోయారు. మత్స్యకారుల మధ్య విభేదాలకు మంత్రి జూపల్లే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితో గుర్తించాలన్నారు. మా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఖమ్మం నగరంలో మూడు ప్రాంతాల్లో అక్రమ ఆక్రమణల తొలగింపు

- రోడ్లు, నాలా ఆక్రమణలపై మున్సిపల్ అధికారుల చర్యలు

ఖమ్మం నవంబర్ 21 మీ వార్తబ్యూరో

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లు, నాలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం నగరంలోని మూడు ప్రాంతాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్డు, నిర్మాణాలను మున్సిపల్ అధికారులు పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో తొలగించారు.

1. మామిళ్లగూడెం స్టేషన్ రోడ్‌లో దారిలో ఆక్రమణ తొలగింపు

మామిళ్లగూడెం స్టేషన్ రోడ్‌లో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన అక్రమ షెడ్ ని మున్సిపల్ అధికారులు పోలీస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారంతో తొలగించారు.







2. నాగార్జున ఫంక్షన్ హాల్ సమీపంలో అక్రమ నిర్మాణం తొలగింపు

నాగార్జున ఫంక్షన్ హాల్ సమీపంలో నాలాను ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ చర్యలో పోలీస్, ఫైర్, డీఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

3. రిలయన్స్ ఫుట్‌వేర్ సమీపంలో ఆక్రమణ తొలగింపు

రిలయన్స్ ఫుట్‌వేర్ సమీపంలో నాలాను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు: ఏసీపీ ప్రసాద్, టీ పిఓ రోజా రెడ్డి, టీపీవో తేజస్విని, టౌన్ ప్లానింగ్ సిబ్బంది దివ్య, శశి, సంబంధిత మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు

ట్రస్ట్ చైర్మన్ దంపతులను సన్మానించిన మోడల్ స్కూల్ సిబ్బంది

- విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

- సన్మాన గ్రహీత పట్టాభి

కారేపల్లి నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి:

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకుంటూ తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని పరస ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ దంపతులు పట్టాభి రామారావు విజయలక్ష్మిలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ స్కూల్ నందు విద్యార్థులు భోజనం చేయటానికి డైనింగ్ హాల్లో ఏర్పాట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న చైర్మన్ దంపతులు సుమారు 70 వేల రూపాయలు వ్యయంతో డైనింగ్ హాల్ లో ఫ్లోరింగ్ ఇతర పనులకు ఆర్థిక సహాయం చేయడంతో నేడు డైనింగ్ హాలు పనులు పూర్తయి విద్యార్థులకు ఉపయోగకరంగా మారింది. శనివారం ఆదర్శ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ ఏలియట్ ఉపాధ్యాయులు ట్రస్ట్ చైర్మన్



పరస పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీలను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు విద్యపై దృష్టిని సారించి ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డైనింగ్ హాల్ పూర్తి చేయడానికి సహకరించిన పట్టాభి రామారావు



విజయలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ తోని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని తల్లిదండ్రుల మనోభావాల కనుగుణంగా విద్యను కొనసాగించాలని కోరారు. పంచాయతీ తరపున తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి బౌద్ధక్షేత్రంలో ఎన్‌జీఆర్ఐ శాస్త్రీయ సర్వే ప్రారంభం

- భూగర్భంలో నిక్షిప్తమైన చారిత్రక ఆనవాళ్ల అన్వేషణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం

- పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కె. అర్జునరావు

నేలకొండపల్లి నవంబర్:21 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి బౌద్ధక్షేత్రానికి సంబంధించిన చారిత్రక విశేషాలను వెలికితీసేందుకు పురావస్తు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బౌద్ధక్షేత్ర పరిసర ప్రాంతాల్లో భూగర్భంలో నిక్షిప్తమైన పురాతన కట్టడాలు, స్థూపాలు, ఇతర చారిత్రక ఆనవాళ్లను గుర్తించేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) శాస్త్రవేత్తల బృందం శనివారం ప్రత్యేక సర్వేను ప్రారంభించింది. పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కె. అర్జునరావు ఈ సర్వేను లాంఛనంగా ప్రారంభించారు.

బౌద్ధక్షేత్రంతో పాటు పాత, భైరాగి గుట్ట తదితర ప్రాంతాల్లో ఈ పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఎన్‌జీఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తూ భూగర్భ పరిశోధనలు నిర్వహిస్తున్నారు. క్రీస్తుపూర్వ కాలానికి చెందిన నిర్మాణాలు, చారిత్రక అవశేషాలు, పురాతన నివాస ప్రాంతాలు, అప్పటి బౌద్ధుల జీవన విధానం, వారు వినియోగించిన వస్తువులకు





సంబంధించిన ఆనవాళ్లను గుర్తించడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశం.

ఈ పరిశోధనలో భాగంగా 400, 200 కెపాసిటీ కలిగిన అత్యాధునిక యంత్రాలతో భూమిని స్కానింగ్ చేస్తున్నారు. సుమారు 6 నుంచి 20 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న నిర్మాణాలు, చారిత్రక అవశేషాలను గుర్తించే దిశగా సర్వే కొనసాగుతోంది. పరిశోధనలో అనుసరించాల్సిన విధానాలపై పురావస్తు శాఖ డైరెక్టర్ ఎన్‌జీఆర్ఐ బృందానికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె. అర్జునరావు మాట్లాడుతూ.. నేలకొండపల్లి బౌద్ధక్షేత్ర చారిత్రక ప్రాధాన్యతను మరింత వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా శాస్త్రీయ పద్ధతుల్లో ఎన్‌జీఆర్ఐ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం శాస్త్రవేత్తలు అందించే నివేదిక ఆధారంగా తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. నేలకొండపల్లి బౌద్ధక్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి. నాగరాజు, జిల్లా పర్యాటక అధికారి సమన్ చక్రవర్తి, పురావస్తు శాఖ ఏడీ గంగాదేవి, మల్లి, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు సంతోష్, రమేష్, జె. శంకర్, సర్వే సిబ్బంది శీలం వెంకటలక్ష్మి, ఎన్విరాన్‌మెంట్ గ్రీన్‌వే సంస్థ చైర్మన్ దుడేటి రవికుమార్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభా పోటీలు

- ఆంగ్ల భాషా నైపుణ్య పోటీలు,చెకుముకి ప్రతిభా పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

నేలకొండపల్లి నవంబర్:21 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలు,శాస్త్రీయ దృక్పథం,తార్కిక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో నేలకొండపల్లి మండలంలో వివిధ ప్రతిభా పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలస్థాయి ఆంగ్ల భాషా నైపుణ్య పోటీలు,జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి ప్రతిభా పరీక్ష నిర్వహించారు.

ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు జూనియర్,సీనియర్ విభాగాల వారీగా ఆంగ్ల భాషా ప్రతిభా పరీక్ష,వక్తృత్వ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో బాలికల పాఠశాలకు చెందిన ఎస్.కె. సోఫియా ప్రతిభా పరీక్షలో ప్రథమ బహుమతి సాధించింది.వక్తృత్వ పోటీలో నాచేపల్లికి చెందిన జి.వైష్ణవి విజేతగా నిలిచింది. జూనియర్ విభాగంలో నాచేపల్లికి చెందిన సి.హెచ్.రాంచరణ్, ఏపీఎన్ పురానికి చెందిన హృషికేష్ విజయం సాధించారు.

అదేవిధంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆరిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి, నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి సాధించాయి.ప్రైవేటు పాఠశాలల విభాగంలో గౌతమి పబ్లిక్ పాఠశాల ప్రథమ బహుమతి, ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాల ద్వితీయ బహుమతి సాధించాయి.

చెకుముకి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి యాదయ్య,మండల విద్యాధికారి చలపతిరావు హాజరై విద్యార్థులను అభినందించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఇనుముల వెంకటేశ్వర్లు అధ్యక్షత







వహించగా,మండల కార్యదర్శి ఎస్. నాగార్జున,మండల అధ్యక్షులు బి.రవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఆంగ్ల భాషా నైపుణ్యాలు, భావవ్యక్తీకరణతో పాటు శాస్త్రీయ విజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఆంగ్ల భాషా నైపుణ్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సంఘం సభ్యులు జయరాజు, బాబురావు,వెంకన్న అభినందించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఇనుముల వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పగిడిపల్లి సర్వయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- సంతాప సభలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై.పుల్లయ్య

కామేపల్లి, నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి :





కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సీనియర్ నాయకుడు, ప్రజా ఉద్యమాల సహచరుడు పగిడిపల్లి సర్వయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై.పుల్లయ్య అన్నారు. కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామం లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కామేపల్లి--కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్ అధ్యక్షతన పగిడిపల్లి సర్వయ్య సంతాప సభ శనివారం నిర్వహించారు. తొలుత సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు సర్వన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ పగిడిపల్లి సర్వయ్య జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, ఎర్రజెండా పట్ల అచంచల విశ్వాసంతో పనిచేశారని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణానికి, ప్రజా ఉద్యమాల బలోపేతానికి తన వంతు కృషి చేశారని గుర్తుచేశారు.వయసు పైబడినా, అనారోగ్య సమస్యలు ఉన్నా పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు.మేడే కార్యక్రమాలు, అమరవీరుల సభలు, పార్టీ మహాసభలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.సర్వయ్య మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆయన లాంటి నిబద్ధత కలిగిన సాధారణ కార్యకర్తల కృషి, త్యాగాల పునాదులపైనే కమ్యూనిస్టు ఉద్యమాలు నిలబడతాయని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత బలోపేతం చేయడమే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శివలింగం, ఎస్.కే.లాల్ మియా, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎడ్లపల్లి ఉపేందర్, కేలోతు లక్ష్మణ్, మండల నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు, జర్పుల రామ్‌సింగ్, వీరయ్య, రాజేష్, సక్రం, కృష్ణ, రాజు తదితరులు పాల్గొని పగిడిపల్లి సర్వయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజా సమస్యలను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలి

- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ

కామేపల్లి, నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి :



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రోడ్లు, సీతారామ ప్రాజెక్టు కాలువ భూ నిర్వాసితుల సమస్యలు, రైతాంగ సమస్యలు, నిత్యవసర సరుకుల ధరలు ఇతర ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి తహసిల్దార్ కు శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను దగా చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేస్తున్న దుర్మార్గపు స్థితి జిల్లాలో రాష్ట్రంలో కొనసాగుతుం దన్నారు.మూడు సంవత్సరాల అయినప్పటికీ పెన్షన్లు ఇప్పటివరకు పెంచలేదన్నారు. కొంతమందికే పెన్షన్లు మంజూరు చేసి అవి కూడా గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లను మాత్రమే ఇస్తున్నారన్నారు.వెంటనే పెంచిన పెన్షన్లను అర్హులందరికీ మంజూరు చేయాలన్నారు.కామేపల్లి మండలంలో రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. ముచ్చర్ల నుండి ఏన్కూరు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నిత్యం ప్రమాదాలకు నిలయమైదన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గెలిచి మూడు సంవత్సరాలు అయినా మండలానికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. మూడు సంవత్సరాలుగా అభివృద్ధికి దూరమై మండలం అస్తవ్యస్తమైందన్నారు.ఎల్ నినో పేరుతో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు.ఒకపక్క సరుకుల ధరలు పెరిగి మరోపక్క కరువు సంభవించి ప్రజల జీవనం ఇబ్బందుల్లో పడిందన్నారు. కామేపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజా సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా కామేపల్లి మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు కాలువ కింద భూములు కోల్పోతున్న రైతులకు భూమి కింద భూమి కేటాయించాలన్నారు.రైతు రుణమాఫీలు చేసి, రైతు భరోసా ఎకరానికి 15000 అందించాలన్నారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని లేని యెడల ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు, కోల దర్గయ్య, షేక్ ఈసుబ్, చిల్లా సురేష్, ఆలోత్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల పక్షాన పోరాటానికి సిద్ధం.

- ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటు నా ప్రధాన ఎజెండా.
- పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు, నిరుద్యోగులకు అన్యాయం.
- గెలిపిస్తే మండలిలో మీ గొంతుకనవుతా ఎరుకల శ్రీనివాస్ గౌడ్.

ఖమ్మం,నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.



నీళ్ల, నిధులు, నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లపాటు గడీల పాలన సాగిందని, ఉద్యమకారులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వాలంటరీ రిటైర్డ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, జీవితాలు పణంగా పెట్టి పోరాడిన వారికి ఏమీ ఒరగలేదనే బాధతోనే తన ఉన్నతోద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్న ఖమ్మం జిల్లా, స్వరాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై వెనుకబడిపోయిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 80 శాతం ఆదివాసీ, గిరిజన విద్యార్థులు ఉన్నప్పటికీ,వారి ఉన్నత విద్య కోసం కనీసం ఒక్క యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సకల జనులను గత పాలకులు మోసం చేశారని, బయ్యారం ఉక్కు పరిశ్రమను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు దండుకున్న నాయకులు గెలిచాక ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు.ఉద్యోగుల సమస్యలు, జాబ్ క్యాలెండర్‌పై పోరాటంప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించడం లేదని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మొత్తం ఉద్యోగుల్లో సగం మందికి పైగా ఔట్‌సోర్సింగ్ విధానంలోనే పనిచేస్తున్నారని, వారికి వచ్చే అరకొర వేతనాల్లోనూ దళారులు కమిషన్లు దండుకోవడం దారుణమన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి, మనస్ఫూర్తిగా తనకు ఓటేసి గెలిపిస్తే శాసనమండలిలో వారి పక్షాన పోరాడే బలమైన గొంతుకనవుతానని ఆయన హామీ ఇచ్చారు.

శతాబ్ది వైభవానికి శాంతినగర్ హైస్కూల్ ముస్తాబు.

- వందేళ్ల విద్యా ప్రస్థానానికి ఘనమైన వేడుకలు..
- పూర్వ విద్యార్థులు, గురువుల ఆత్మీయ సమ్మేళనానికి సర్వం సిద్ధం.

ఖమ్మం, నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.





ఖమ్మం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వందేళ్ల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలకుముస్తాబవుతోంది. 1927లో ప్రారంభమైన ఈ విద్యాలయం 2026 -27 విద్యా సంవత్సరం నాటికి వంద సంవత్సరాల మైలురాయిని చేరుకోవడం విశేషం.ఎన్నో తరాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా తీర్చిదిద్దిన ఈ పాఠశాల చరిత్రలో శతాబ్ది వేడుకలు చిరస్మరణీయ ఘట్టంగా నిలవనున్నాయి.ఈ సందర్భంగా ఈ నెల 29వ తేదీ ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం, గతంలో విద్యాబోధన చేసిన గురువులను సాదరంగా ఆహ్వానించి సత్కరించడం, పాఠశాల వందేళ్ల ప్రస్థానాన్ని స్మరించుకోవడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక, పూర్వ మరియు ప్రస్తుత ఉపాధ్యాయులకు ఘన సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను గౌరవ అతిథులుగా ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.వందేళ్ల విద్యా ప్రస్థానం అంటే కేవలం ఒక పాఠశాల చరిత్ర మాత్రమే కాదు, వేలాది మంది విద్యార్థుల బాల్య జ్ఞాపకాలు, గురువుల త్యాగాలు, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యా బోధనకు నిలువెత్తు నిదర్శనం. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో చదువుకున్న స్నేహితులు, నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారు మళ్లీ కలుసుకునే అరుదైన అవకాశం ఈ శతాబ్ది వేడుకలు కల్పించనున్నాయి.ఈ చారిత్రాత్మక వేడుకలను విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్, జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ గారు, మున్సిపల్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి, పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొంటున్నారు అని, శాంతి నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపా బాలానందం, పూర్వ విద్యార్థి కొప్పుల నరేశ్, కుంచకర్ర నగేశ్, పాస్యం బ్రహ్మారెడ్డి, భోగా గిరి, పుల్లఖండం రామకృష్ణ, రాఘవాచార్యులు, శ్రీగాధ శ్రీనివాస్‌లతో పాటు పలువురు విద్యార్థులు, డీ. నాగభూషణం, రాములు, బొమ్మిసెట్టి శ్రీనివాస్, కే. రాంబాబు, ఏ. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ వాగు నుండి వృధాగా పోతున్న నీటిని చెరువులకు మళ్లించి నింపుతాం

- రెండు పంటలు పండే విధంగా ప్రభుత్వం కృషి
- సీతారామ ప్రాజెక్టు,బుగ్గ వాగు ప్రాజెక్టు ద్వారా కామేపల్లి మండలం సస్యశ్యామలం
- రైతులకు నష్టం జరగకుండా బుగ్గ వాగు ప్రాజెక్టు భూ సేకరణ
- ప్రభుత్వానికి రైతులు సహకరించాలి
- గ్రామ సభలలో ఖమ్మం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం

కామేపల్లి, నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి :





రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా బుగ్గవాగు ప్రాజెక్టు భూసేకరణ చేపడుతున్నామని రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఖమ్మం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. సదానందం కోరారు. కామేపల్లి మండలం లోని బుగ్గవాగు ప్రాజెక్ట్ నుండి భూమి లోపల పైపు లైన్ వేసి దాని ద్వారా చెరువులు నింపడానికి పింజరమడుగు, నెమలిపురి,గోవింద్రాల,పాత లింగాల,కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలలో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ బుగ్గ వాగు నుండి వృధాగా పోతున్న నీటిని ఈ గ్రామాల్లో చెరువులకు మళ్లించి వాటిని నింపి రైతులకు రెండు పంటలు పండే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఇప్పటికే మండలంలో సీతారామ ప్రాజెక్ట్ ,బుగ్గ వాగు ప్రాజెక్ట్ ద్వారా మండలం లోని భూములు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. భూ సేకరణలో పూర్తయిన వెంటనే రైతులకు చెల్లిస్తామని వెల్లడించారు.ఈ భూ సేకరణ సభల్లో రైతులు లేవనెత్తిన పలు అంశాలకు వారు సమాధానం చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.వి శ్రీనివాసరావు,ఎంపీడీవో ధరావత్ సోమ్ లాల్,ఇరిగేషన్ డి ఈ వెంకన్న నాయక్, ఆర్ ఐ క్రాంతి కుమార్,ఇరిగేషన్ ఏఈ లు నాగయ్య,సందీప్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, రైతులు, రైతు ప్రతినిధులు,ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు జిపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు .

చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఘనంగా

కొత్తగూడెం నవంబర్ 21 మీ వార్త ఆర్ సి





జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను జడ్.పి. హెచ్.ఎస్ కో-ఎడ్యుకేషన్, మణుగూరులో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్.పి.హెచ్.ఎస్ కో-ఎడ్యుకేషన్, మణుగూరు ప్రధానోపాధ్యాయురాలు ఎం. నాగశ్రీ తొలుత చెకుముకి ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పిల్లలలో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు, అనంతరం లయన్స్ క్లబ్, మణుగూరు ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య మాట్లాడుతూ చెకుముకిలో వచ్చే ప్రశ్నాపత్రాలు పిల్లలను ఆలోచింపజేసే విధంగా ఉంటాయని అన్నారు, మణుగూరు మండల టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి (పర్యావరణం) డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ బట్టీ సంస్కృతిని విడనాడే విధంగా, పిల్లలు సమాధానాలను బట్టీ పట్టకుండా స్వయంగా ఆలోచించి, పరిశీలించి, నిర్ణయం తీసుకునే విధంగా ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు, జ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి (సైన్స్ అండ్ టెక్నాలజీ) లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్సు, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, దేశం కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్సు, పర్యావరణం కోసం సైన్స్ అను నినాదంతో పనిచేస్తున్న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ చెకుముకి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు, అనంతరం జిల్లాస్థాయికి ఎంపికైన జట్లను ప్రకటించారు, ప్రభుత్వ విభాగం నుండి సింగరేణి కాలరీస్ హైస్కూల్ కు చెందిన జి. పావన శరణ్య, ఏ. సంజయ్, బి. మణిరాం, ప్రైవేట్ స్కూల్స్ నుండి ఎక్సలెంట్ హైస్కూల్, బాంబే కాలనీకి చెందిన కె. దీక్షిత్, బి. మణికంఠ, ఎండి. సుహాన తబుస్సుం, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగం నుండి జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన వి. రిషిక, జె. పల్లవి, ఎం. లింగయ్య జిల్లాస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు, జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను అతిథులు అభినందించి జిల్లాస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు, ఈ చెకుముకి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మం పట్టణంలోని చౌకధరల దుకాణం తనిఖీ 6ఏ కేసు నమోదు, నిల్వల స్వాధీనం.

- జిల్లా పౌరసరఫరాల అధికారి.

ఖమ్మం, నవంబర్ - 21,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం పట్టణంలోని చౌకధరల దుకాణం నెం. 2281001 డీలర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వీడియో ఆధారాలతో కూడిన ఫిర్యాదు అందిందని, దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ తెలిపారు. ?జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, సదరు చౌకధరల దుకాణాన్ని స్వయంగా తనిఖీ చేసి విచారణ చేపట్టినట్లు అన్నారు. ఈ విచారణలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో, దుకాణ డీలర్ ఎం. రాజయ్య పై నిత్యావసర సరుకుల చట్టం, 1955 ప్రకారం 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని, అనంతరం దుకాణంలో నిల్వ ఉన్న 6.84 క్వింటాళ్ల సరుకులను స్వాధీనం చేసుకుని, భద్రత నిమిత్తం సమీపంలోని చౌకధరల దుకాణం నెం. 2281002 డీలర్‌కు అప్పగించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు. ?ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకతను కాపాడతామని, లబ్ధిదారులకు చేరాల్సిన రేషన్ సరుకులను పక్కదారి పట్టించే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే ప్రజలు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మద్దులపల్లి పాఠశాల విద్యార్థిని మేఘన శ్రీ ఎంపిక

- అభినందించిన హెచ్ఎం రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు అంజయ్య,బి.రాంబాబు

కామేపల్లి,నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ,తరగతి చదువుతున్న విద్యార్థిని పొడుగు మేఘన శ్రీ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14 కబడ్డీ పోటీలకు ఎంపికైంది.ఈ నెల 22 నుంచి 24వ,తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో మేఘన శ్రీ పాల్గొననుంది. దీంతో ?ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు అంజయ్య, బి.రాంబాబు, ఉపాధ్యాయ బృందం మేఘన శ్రీని ప్రత్యేకంగా అభినందించారు.అలాగే సర్పంచ్ పడిగ నాగమణి,ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, మద్దులపల్లి మాజీ కబడ్డీ క్రీడాకారులు ఆమెను అభినందించి,రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

చివరి తడి కోసం సీతారామ జలాలు విడుదల.

- రైతుల అభ్యర్థనపై తక్షణమే స్పందించి నీటి విడుదలకు ఆదేశాలు.
- వైరా--ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు గోదావరి జలాలు.
- ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనున్న సాగునీరు.

ఖమ్మం,నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.





పంటలు ఎండిపోకుండా చివరి తడి అందించి ఆదుకోవాలంటూ రైతులు చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నాయని, చివరి తడి అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాగునీటి అవసరాన్ని వివరించి, వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన మంత్రి తుమ్మల అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
దీంతో వైరా,ఏన్కూరు,అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అధికారులు విడుదల చేశారు. విడుదల చేసిన నీరు ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనుంది. తద్వారా ఆయా కాలువల పరిధిలోని పంటలకు చివరి తడి అందే అవకాశం ఏర్పడింది.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విడుదల చేసిన గోదావరి జలాలను కేవలం పంటల సాగు అవసరాలకే వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా పొలాలకు అందేలా రైతులు సహకరించాలని కోరారు. చివరి తడి అందించడం ద్వారా పంటలను కాపాడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.రైతుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి సాగునీరు విడుదల చేయించిన మంత్రి తుమ్మల నిర్ణయంపై ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో

- బీమా పథకానికి విశేష స్పందన
- జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అర్హులైన లబ్ధిదారులందరికీ జీవిత బీమా ను వర్తింపజేయాలి
- ఎంపీడీవో ధరావత్ సోంలాల్, సూపరిండెంట్ తన్నీరు నరేందర్



కామేపల్లి, నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, ఆర్కే పురం, తాళ్లగూడెం, కొమ్మినేపల్లి, పొన్నెకల్లు గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా నమోదు ప్రక్రియను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జీవిత బీమా పథకానికి లబ్ధిదారుల నుండి విశేష స్పందన లభిస్తుంది.ఈ సందర్భంగా ఎంపీడీవో సోంలాల్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ జీవిత బీమా పథకమును వర్తింపజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు దారులు తప్పనిసరిగా రేషన్ కార్డు తీసుకురావాలని సూచించారు.ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమాను చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకముతో అందరికీ ఆర్థిక భరోసా తో పాటు ఆపద వేళ కుటుంబాలకు అండగా ఇందిరమ్మ బీమా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఈ -పంచాయతీ ఆపరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

దమ్మపేట నవంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



ఎస్ఐఆర్ ఫేజ్-3 ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లకు దిశానిర్దేశం చేసి నటువంటి ఎమ్మెల్యే ఆదినారాయణ.
దమ్మపేట మండలం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఐఆర్ ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు ఐదు మండలాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తో పాటు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ వేగి వెంకటేష్ , పీసీసీ కోఆర్డినేటర్ దుద్దిల్ల శ్రీను బాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు ఇప్పటికే రెండు దఫాలుగా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఇంకా ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిచేసి అర్హులైన ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు.
ప్రజలకు ఓటు హక్కుపై సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని బీఎల్ఏలకు సూచించారు.
ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పొదిలి జ్యోతి , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ , ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పర్సా వెంకట్ , ఎండీ జహీరుద్దీన్ , చిన్నంశెట్టి సత్యనారాయణ , నల్లమోతు వెంకటరమణ , కక్కిరాల రమేష్ , బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు.

భట్టుపల్లి అయ్యప్ప పీఠానికి విగ్రహాల సమర్పణ

- భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పీఠానికి విగ్రహాల అందజేత..
- రాళ్లవాగు వద్ద విగ్రహాలకు పవిత్ర జలస్థానం..
- అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన భట్టుపల్లి..
- విగ్రహాల దాతలుగా గవిని సతీష్ స్వామి దంపతులు...

కరకగూడెం, నవంబర్ 21 మీ వార్త ప్రతినిధి





మండలంలోని భట్టుపల్లి గ్రామంలో గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పీఠానికి అయ్యప్ప స్వామి, వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలతో పాటు పడిపూజ విగ్రహాన్ని గవిని సతీష్ స్వామి దంపతులు భక్తిశ్రద్ధలతో దాతలుగా సమర్పించారు. ఈ సందర్భంగా పీఠం తరపున దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.
ముందుగా నూతనంగా సమర్పించిన విగ్రహాలను భక్తులు, గురుస్వాములు కలిసి రాళ్లవాగు సమీపంలోని పవిత్ర జలస్థానానికి తీసుకెళ్లి జలస్థానం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వాముల భజనలు, అయ్యప్ప నామస్మరణలు, కీర్తనలతో ఆ ప్రాంతమంతా భక్తిమయంగా మారింది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషతో కార్యక్రమం మారుమోగింది. అనంతరం పూజలు నిర్వహించిన విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా హరిహరపుత్ర అయ్యప్ప పీఠం వద్దకు తీసుకువచ్చి ప్రతిష్ఠాపనకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్రమైన ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన గవిని సతీష్ స్వామి దంపతులను గురుస్వాములు అభినందించారు. అయ్యప్ప స్వామి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు....
ఈ ఈ కార్యక్రమంలో గురు స్వాములు మిట్టపల్లి శంకరయ్య, దొంతు వెంకన్న,బిర్ర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కానరాని కరకగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు!

- వారంలో ఒకట్రెండు రోజులే విధులకు హాజరు..
- రోగులకు తప్పని నిరీక్షణ
- సమావేశాల పేరుతో విధులకు డుమ్మా..
- పట్టించుకోని సంబంధిత అధికారులు!

కరకగూడెం:







ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య సిబ్బందికి జీతభత్యాలు చెల్లిస్తున్నప్పటికీ, కొందరి నిర్లక్ష్యంతో ఆ లక్ష్యం నీరుగారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరకగూడెం మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో వైద్యురాలి విధుల నిర్వహణపై స్థానికంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం.. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు వారంలో కేవలం ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని, మిగిలిన రోజుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యురాలు ఎందుకు విధులకు రావడం లేదని రోగులు ప్రశ్నిస్తే.. సమావేశాలు ఉన్నాయని, ఇక్కడ మీటింగ్ ఉంది.. అక్కడ మీటింగ్ ఉందంటూ సమాధానాలు చెబుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమావేశాల పేరుతో విధులకు దూరంగా ఉంటే సామాన్య రోగులకు వైద్యం అందించేది ఎవరు? ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా వైద్యురాలు అందుబాటులో లేకపోతే ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు.
ప్రభుత్వ వైద్యశాల అంటే ప్రజలకు భరోసా కల్పించాల్సిన కేంద్రం. కానీ వైద్యురాలు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియని పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ వైద్య సేవల ప్రయోజనం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు.
కరకగూడెం గ్రామానికి చెందిన సంపటి మధు మాట్లాడుతూ..
"ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యురాలి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ?ఆసుపత్రికి వైద్యం, మందుల కోసం వెళ్తే డాక్టర్ గారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన చెందారు. సమయపాలన పాటించకుండా, ఆమెకు వీలున్న సమయాల్లో మాత్రమే వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. తీరా మందుల కోసం ఆసుపత్రికి వెళ్లి ఫోన్ చేసి అడిగితే.. 'ఈరోజు నాకు మీటింగ్ ఉంది, ఆసుపత్రికి రావడం లేదు' అనే సమాధానం వస్తోందని తెలిపారు. ?వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో రోగులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఆసుపత్రిలో ప్రతిరోజూ నిర్దిష్ట సమయానికి డాక్టర్ అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని మధు కోరారు."
ఇప్పటికైనా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి కరకగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో వైద్యురాలి విధుల హాజరుపై సమగ్ర విచారణ చేపట్టాలి. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ప్రభుత్వ వైద్య సేవల విషయంలో ఇకనైనా అధికారులు కళ్లు తెరుస్తారా? లేక ప్రజలకు ఈ నిరీక్షణ తప్పదా? అన్నది వేచి చూడాల్సిందే!

ప్రతి కుటుంబానికి భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎంతో ప్రయోజనకరం.

- సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్,ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా

ఖమ్మం,నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి



ఈ రోజు ఖమ్మం నగరంలో ప్రతి డివిజన్లలో గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో జరుగుచున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు శిబిరాలను సందర్శించిన సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యం డి ఖాదర్ బాబా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దేశంలో మొట్ట మొదటి సారిగా మన రాష్ట్రము ప్రవేశ పెట్టిన ఈ పథకం గురించి వివరించి ప్రతి డివిజన్ లో మున్సిపల్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో ఉచితంగా ప్రజలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఇరువురు తెలిపారు.ప్రజల సంక్షేమం, కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్గించి,



అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకం ప్రయోజనాలను పొందేలా సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎం.డి. ఖాదర్ బాబా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం వెంకటేశ్వర్లు, మాలిదు మనీష్, కొట్టే సుధాకర్, పల్లెబోయిన చంద్రం, రజనీ, శశి, ఏలూరు శ్రీను వివిధ డివిజన్ల నాయకులు కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి ప్రణాళిక ను పకడ్బందీ గా రూపకల్పన చేయాలి.

- 2028 నాటికి తలసరి ఆదాయం రూ. 5 లక్షలు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో కార్యాచరణ.

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ఖమ్మం, నవంబర్ -21,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ తమ లక్ష్యాలను స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించుకుని, నిర్దేశిత గడువులోగా వాటి సాధనకు పక్కా కార్యాచరణతో ఉండాలన్నారు.వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధన, తాగునీటి రంగాల అభివృద్ధి లక్ష్యాలపై చర్చించారు. వ్యవసాయ రంగంలో భాగంగా 2032 మార్చి నాటికి రైతుల నికర ఆదాయాన్ని 15 శాతం మేర పెంచడం, 5 వేల ఎకరాల్లో లాభదాయక సాగు పద్ధతులను విస్తరించడం, డ్రోన్ల వినియోగం, యాంత్రీకరణ ప్రణాళిక చేయాలన్నారు.

ఉద్యానవన శాఖ పరిధిలో ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు డ్రిప్ ఆటోమేషన్ పెంచాలని, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 2030 నాటికి పశువుల్లో గాలికుంటు, పీపీఆర్, రేబిస్ వ్యాధుల పూర్తి నిర్మూలన,4 వేలకు పైగా పశువుల షెడ్ల నిర్మాణం, పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధి, మత్స్య శాఖ ద్వారా చెరువుల అభివృద్ధి, ఆధునిక మత్స్య మార్కెట్ల నిర్మాణం, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు వంటి అంశాలపై దృష్టి



సారించాలని సూచించారు. జిల్లాలో నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం నూతన 33,11 కేవీ సబ్-స్టేషన్ల నిర్మాణం, ఓవర్‌లోడ్ ఫీడర్ల విభజన, భూగర్భ కేబుల్ పనులు, వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. టీజీరెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, మోడల్ సోలార్ గ్రామాల పథకాల కింద సోలార్ రూఫ్‌టాప్‌లు, వ్యవసాయ సోలార్ పంపుసెట్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చేతిపంపులు, పైప్‌లైన్ల మరమ్మతులు, నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ కార్యాచరణ కు కలెక్టర్ సూచించారు. సెర్ప్ శాఖ పరిధిలో జిల్లాలో మహిళలను స్వయం సహాయక సంఘాల్లో భాగస్వాములను చేయడం, వారిలో సగం మందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఉదాహరణగా తెలిపారు. సాగునీటి శాఖ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడం, జాతీయ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల వల్ల కలిగే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించాలని అన్నారు.జిల్లాలో పర్యాటక



అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ?2028 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5 లక్షలకు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. 2033-34 నాటికి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా ప్రకటించే స్థాయికి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.లక్ష్యాలను నిర్దేశించుకోవడమే కాకుండా వాటి సాధనకు అవసరమైన వనరులు, చేపట్టాల్సిన పనులు, అమలు చేయాల్సిన విధానం, నిర్దిష్ట కాలపరిమితులను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల సమతుల్య వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి రంగానికి సంబంధించి అవసరమైన గణాంకాలను సేకరించి విశ్లేషణ ఆధారంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.
అంతకుముందు కలెక్టర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష చేశారు. ప్రజల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తిరస్కారంపై కారణాలతో సహా దరఖాస్తుదారునికి వ్రాతపూర్వకంగా తెలిపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు.

- బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి.

ఖమ్మం, నవంబర్ 21,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్య వెంకటరామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి గుజ్జ సత్యంకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజ్జ సత్యం బీసీ సంక్షేమ సంఘంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ బీసీల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని, భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండి సమాజానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. గుజ్జ సత్యంకు రాజకీయంగా తగిన అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

గోవిందాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లం లో సామర్థ్యాలు, చెకుముకి పోటీలు

- అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థులు

- అభినందించిన ఎంఈఓ వెంకట్,ఇంచార్జ్ హెచ్ఎం సత్యం

కామేపల్లి, నవంబర్ 21మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం గోవిందాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఎల్టా వారి ఆధ్వర్యంలో ఆంగ్లం సబ్జెక్టులో సామర్థ్యాలపై మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు.సీనియర్, జూనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. పోటీలలో మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచారు.ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ జి.వెంకట్, గోవిందాల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం జె.సత్యం, మండల ఎల్టా కన్వీనర్ ఎం.నాగయ్య, కో-ఆర్డినేటర్ డి.రాంబాబు,ఉపాధ్యాయు లు అభినందించారు. పోటీలలో పాల్గొని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవడం మండలానికే గర్వకారణం



అన్నారు. విద్యార్థులు పోటీ తత్వమును అలవర్చుకొని రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు లభిస్తుందన్నారు.
అదేవిధంగా విద్యార్థులకు చెకుముకి పోటీలను కూడా నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.
చెకుముకి పోటీలలో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని కామేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిని ఎంజే పల్లి పాఠశాల విద్యార్థులు,



తృతీయ బహుమతిని బాసిత్ నగర్ పాఠశాల విద్యార్థులు పొందడం జరిగిందని చెకుముకి పోటీల కన్వీనర్ వి.కమల్,
హెచ్ఎం జె.సత్యం, ఉపాధ్యాయులు తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

తెలంగాణ ఉద్యమకారుడు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (రీజియన్-1) శ్రీ ఐ. సత్యనారాయణ కి ఘన సన్మానం.

కొత్తగూడెం నవంబరు 21 మీ వార్త ఆర్ సి

ంతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి జేఏసీ (జేఏసీ) తరపున చురుగ్గా పాల్గొన్న నాటి సింగరేణి అధికారి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (రీజియన్-1) గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీ ఐ. సత్యనారాయణ అధికారిక పర్యటన నిమిత్తం కొత్తగూడెం విచ్చేశారు.
ఈ సందర్భంగా సింగరేణి తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు శ్రీ ఆకునూరి కనకరాజు మరియు సింగరేణి అధికారుల సంఘం (సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్) నాయకులు శ్రీ సలీం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి, ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా వారు మలిదశ తెలంగాణ ఉద్యమ రోజులను, నాటి కఠిన పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. సీమాంధ్ర ఆధిపత్య పాలన కొనసాగుతున్న ఆ రోజుల్లో సింగరేణి సంస్థలో తెలంగాణ వాదం వినిపించడం కత్తిమీద సాములా ఉండేదని వారు పేర్కొన్నారు. ఆ కాలంలో తెలంగాణ అధికారులు తమ ఆకాంక్షలను కేవలం గుసగుసలుగా మాత్రమే చెప్పుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, 'జై తెలంగాణ' అనే నినాదం పలకడమే నిషిద్ధంగా ఉండేదని (ఏదో పాకిస్తాన్ జిందాబాద్ అన్నంత తీవ్రంగా చూసేవారని) ఆవేదనతో గుర్తుచేసుకున్నారు.



అంతటి క్లిష్టమైన, ప్రతికూల పరిస్థితుల్లోనూ వెరవకుండా, సింగరేణిలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించిన అతికొద్ది మంది అధికారులలో శ్రీ ఐ. సత్యనారాయణ ఒకరని, తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్ కోసం ఆయన దృఢంగా నిలబడ్డారని కొనియాడారు.
గోదావరిఖని ప్రాంతానికి చెందిన తెలంగాణ ముద్దుబిడ్డ, ఒకప్పటి సింగరేణి ఉద్యోగి అయిన ఐ. సత్యనారాయణ నేడు 'డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ' వంటి అత్యున్నత స్థాయికి ఎదగడం తమకు ఎంతో గర్వకారణమని ఆకునూరి కనకరాజు , సలీం హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన వృత్తి జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.
తమను గుర్తుపెట్టుకుని, నాటి తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన కృషిని స్మరించుకుంటూ సన్మానించినందుకు శ్రీ ఆకునూరి కనకరాజు కి, శ్రీ సలీం గారికి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఐ. సత్యనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పరిధిలో హిమాయత్ సాగర్ ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హెచ్ఎండీఏ చేపట్టిన రోడ్డు పనుల్లో భాగంగా నిర్వహించిన బ్లాస్టింగ్ ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. బ్లాస్టింగ్ కారణంగా రాళ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో ఓఆర్ఆర్‌పై రాళ్లను గమనించకుండా వేగంగా వచ్చిన కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో వరుసగా నాలుగు కార్లు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో పలువురు వాహనదారులు గాయపడ్డారు. ఇద్దరికి కాళ్లు ఫ్రాక్చర్ కాగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు.ఈ ప్రమాదం కారణంగా ఓఆర్ఆర్‌పై సుమారు రెండు కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు పనులు చేపట్టే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడమే ప్రమాదానికి కారణమని వాహనదారులు మండిపడుతున్నారు. బ్లాస్టింగ్ సమయంలో వాహనాల రాకపోకలను ఎందుకు నియంత్రించలేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఆత్మరక్షణ కోసం తుపాకి పట్టాలి

హైదరాబాద్ : భవిష్యత్తులో దేశంలో హిందువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే భద్రతా ముప్పులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. చట్టప్రకారం అనుమతులు పొంది ప్రతి హిందువు తప్పనిసరిగా లైసెన్స్‌డ్ తుపాకీని దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.ప్రపంచవ్యాప్తంగా ముస్లింల జనాభా నానాటికీ పెరిగిపోతోందని రాజాసింగ్ తన వీడియోలో ప్రస్తావించారు. దీనివల్ల కాలక్రమేణా భారతదేశంలో హిందువుల ఉనికికి, భద్రతకు పెను సవాలు ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. అలాంటి అనిశ్చిత పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు సమాజం ఎలా తట్టుకుంటుందని ప్రశ్నించారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు.ఆత్మరక్షణ కోసమే తుపాకులు కొనుగోలు చేయాలని చెప్పిన ఆయన, దానికి సంబంధించి చట్టబద్ధమైన నిబంధనలను పాటించాలని గుర్తుచేశారు. ఈ వీడియో నెట్టింట బయటకు రావడంతో తీవ్ర దుమారం చెలరేగింది. ఒక ప్రజాప్రతినిధి బహిరంగంగా ఇలాంటి పిలుపునివ్వడంపై రాజకీయ పక్షాలు, సామాజిక వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

24 గంటల్లోనే రూ.31,000 కోట్లకు పైగా వసూలు చేసిన జీటీఏ 6

హైదరాబాద్ : ప్రపంచ వీడియో గేమింగ్ చరిత్రలో కనీవినీ ఎరుగని సరికొత్త రికార్డు నమోదైంది. అత్యంత భారీ అంచనాల నడుమ విడుదలైన యాక్షన్-అడ్వెంచర్ గేమ్ 'గ్రాండ్ తెఫ్ట్ ఆటో 6' (జీటీఏ 6) ప్రపంచ వినోద రంగాన్ని షేక్ చేసింది. విడుదలైన కేవలం 24 గంటల వ్యవధిలోనే ఏకంగా 3.79 బిలియన్ డాలర్ల (సుమారు రూ.31,000 కోట్లపైనే) అంతర్జాతీయ అమ్మకాలను సాధించింది. గతంలో తన మునుపటి వెర్షన్ 'జీటీఏ 5' పేరిట ఉన్న రికార్డును ఇది బద్దలు కొట్టింది. వినోద రంగ చరిత్రలోనే అతిపెద్ద విడుదలలో ఒకటిగా సరికొత్త మైలురాయిని లిఖించింది.ప్రీ-రిలీజ్ బుకింగ్స్, మొదటి రోజు కొనుగోళ్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3.25 కోట్ల కాపీలు అమ్ముడైనట్లు గేమ్ డెవలపర్ రాక్‌స్టార్ గేమ్స్ అధికారికంగా వెల్లడించింది. 2013లో విడుదలైన 'జీటీఏ 5' మొదటి రోజు సాధించిన 800 మిలియన్ డాలర్ల ఆదాయంతో పోలిస్తే ఇది దాదాపు ఐదు రెట్లు ఎక్కువ కావడం విశేషం. అంతేకాకుండా హాలీవుడ్ చలనచిత్ర చరిత్రలో సంచలనం సృష్టించిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' జీవితకాల ప్రపంచ బాక్సాఫీస్ వసూళ్లను (2.94 బిలియన్ డాలర్లు) కేవలం ఒక్క రోజులోనే ఈ గేమ్ దాటేసి సరికొత్త సంచలనం సృష్టించింది.కల్పిత వైస్ సిటీ నేపథ్యంలో లూసియా, జాసన్ బ్రిట్ట్ అనే నేర పాత్రల చుట్టూ ఈ గేమ్ కథనం సాగుతుంది. రాక్‌స్టార్ గేమ్స్ మాతృ సంస్థ టేక్-టూ ఇంటరాక్టివ్ ఈ గేమ్‌ను దాదాపు 1 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో నిర్మించింది. దీన్ని ఆడేందుకు ప్రపంచవ్యాప్తంగా గేమర్లు తమ ఉద్యోగాలకు ప్రత్యేక సెలవులు పెట్టడంతో పాటు, తమకు అంతరాయం కలిగించకుండా కుటుంబ సభ్యులతో ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారంటే క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పీసీ వెర్షన్‌తో పాటు ఆన్‌లైన్ మల్టీప్లేయర్ సదుపాయాలు 2027 నాటికి అందుబాటులోకి రావచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ పేరుతో భారీ మోసం..

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో రూ.50 లక్షలు కాజేసిన కేటుగాడు!

హైదరాబాద్ : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ గా చలామణి అవుతూ జాబ్ కోసం చూస్తున్న నిరుద్యోగులను మోసం చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మంత్రి ఓఎస్డీగా అవతారమెత్తిన కొలుగూరి రవికిరణ్ అనే చీటర్, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.50.87 లక్షలు కాజేశాడు. ఈ వ్యవహారంపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
నకిలీ ఓఎస్డీ ఐడీ కార్డులు, నకిలీ ప్రభుత్వ నియామక ఉత్తర్వులను సృష్టించి నిందితుడు నిరుద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులను బురిడీ కొట్టించాడు. అంతేకాకుండా, అసలైన ప్రభుత్వ వెబ్‌సైట్లను పోలిన నకిలీ పోర్టల్స్‌ను రూపొందించి నిరుద్యోగులకు పూర్తి నమ్మకం కలిగించాడు. టీచర్, మున్సిపల్ అటెండర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, రికార్డ్ అసిస్టెంట్ వంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మొత్తం నలుగురు బాధితుల నుంచి రూ.50.87 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు.మోసపోయిన బాధితులు నేరుగా మంత్రి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం బట్టబయలైంది. నిందితుడు సృష్టించిన నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని అధికారులు పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్లు

హైదరాబాద్ : ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు భారీ ఆర్థిక మద్దతు ప్రకటించింది. ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పరిశోధనలను వేగవంతం చేసేందుకు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46.34కోట్లు) నిధులను అందించనున్నట్లు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ శనివారం తెలిపారు. ఈ సహకారంతో భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఐఐటీ చేస్తున్న పరిశోధనలకు మరింత ఊపు వస్తుందని ఆయన అన్నారు.ఐఐటీ ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థి అయిన సుందర్ పిచాయ్, తమ సంస్థ అందిస్తున్న ఈ సాయంపై స్పందించారు. ఏఐ ప్రయోజనాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను అమలు చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిధులను మూడు ప్రధాన రంగాలపై కేటాయించనున్నారు. అత్యాధునిక ఏఐ పరిశోధనలు, విద్యార్థులకు అవకాశాలు కల్పించడం, సంస్థలో ఏఐ సామర్థ్యాన్ని పెంచడం వంటి వాటికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.ఈ చొరవలో భాగంగా ఐఐటీ ఖరగ్‌పూర్ పరిశోధకులు, విద్యార్థులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే ప్రాజెక్టులను చేపడతారు. భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్రపంచ టెక్ కంపెనీలు, విద్యాసంస్థలు ఏఐ రంగంలో పెట్టుబడులు పెంచుతున్న తరుణంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.విద్యాసంస్థలతో కలిసి పనిచేస్తూ, సమాజంపై సానుకూల ప్రభావం చూపే పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్న తమ నిబద్ధతను ఈ నిధులు ప్రతిబింబిస్తాయని గూగుల్ పేర్కొంది. "అందరికీ ఉపయోగపడే ఏఐను రూపొందించడానికి బలమైన అకడమిక్ నాయకత్వం, భాగస్వామ్యం అవసరం. ఈ నిధుల ద్వారా భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలకు ప్రయోజనం చేకూర్చే సాంకేతిక పరిష్కారాలను అందించడంలో ఐఐటీ ఖరగ్‌పూర్‌కు మద్దతు ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాం" అని కంపెనీ ఒక ప్రకటనలో వివరించింది.

బిజినెస్

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు గూగుల్ బంపర్ ఆఫర్

రూ.46 కోట్ల ఏఐ నిధుల బూస్ట్



భారత్‌లో ఏఐ పరిశోధన, ఆవిష్కరణలను కొత్త పుంతలు తొక్కించేందుకు అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ నిర్ణయం తీసుకుంది. ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46 కోట్ల) ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. దేశీయ సామాజిక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనడంతో పాటు భవిష్యత్ సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడం ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశం.

కీలక విభాగాల్లో నిధుల వినియోగం

ఆంగ్ల భాషా ఆధిపత్యాన్ని అధిగమించి భారతీయ భాషల్లో ఏఐ సాంకేతికతను విస్తరించడంపై పరిశోధకులు దృష్టి సారిస్తారు. దీనితో పాటు వ్యవసాయం, మెటీరియల్స్ సైన్స్, విద్యా సాంకేతికత (ఎడ్‌టెక్) రంగాల్లో క్షేత్రస్థాయి సవాళ్లను పరిష్కరించే ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తారు. ఏఐ నైపుణ్యాలను కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకే పరిమితం చేయకుండా అన్ని విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు చేరువ చేయనున్నారు. ఇందుకోసం ఆధునిక పాఠ్యప్రణాళికల రూపకల్పనకు గూగుల్ తోడ్పాటు అందిస్తుంది.

క్యాంపస్‌లో నూతన ఏఐ ఫ్రేమ్‌వర్క్‌లు, పరిశోధనా సాధనాలను అభివృద్ధి చేసి వినూత్న నమూనాల రూపకల్పనకు అవసరమైన సాంకేతిక వాతావరణాన్ని బలోపేతం చేస్తారు.

సుందర్ పిచాయ్ ఏమన్నారంటే..

తన విద్యా ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన ఐఐటీ ఖరగ్‌పూర్ తదుపరి తరం విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడటం ఎంతో సంతోషంగా ఉందని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఈ సంస్థ చేస్తున్న పరిశోధనల ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ చేరాలన్న లక్ష్యానికి ఈ నిధులు ఊతమిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన, శిక్షణ, మౌలిక వసతులను ఒకే వేదికపైకి తీసుకురావడం విద్యాసంస్థలు--పరిశ్రమల భాగస్వామ్యంలో కీలక మైలురాయి కానుంది. అయితే, వివిధ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, అమలు కాలపరిమితిపై స్పష్టత రావాల్సి ఉంది.

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు రూ.2 కోట్ల భారీ జరిమానా



హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు ప్రముఖ బీమా సంస్థ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్‌కు భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) రూ.2 కోట్ల భారీ జరిమానా విధించింది. కోవిడ్-19 సహా పలు ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను సరైన కారణాలు లేకుండా తిరస్కరించడం, పాలసీ నిబంధనలకు విరుద్ధంగా క్లెయిమ్ మొత్తాల్లో కోతలు విధించడం వంటి అంశాలను నియంత్రణ సంస్థ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2022 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 11 వరకు స్టార్ హెల్త్ కార్యకలాపాలపై నిర్వహించిన తనిఖీల్లో ఈ ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ముఖ్యంగా కోవిడ్ బాధితులకు ఆసుపత్రిలో చికిత్స అవసరం లేదనే కారణంతో కొన్ని క్లెయిమ్‌లను తిరస్కరించినట్లు ఐఆర్‌డీఏఐ గుర్తించింది. వైద్యుల సూచనలు, పాలసీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించలేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. కొన్ని సందర్భాల్లో నియంత్రణ సంస్థ తప్పులను ఎత్తిచూపిన తర్వాతే బీమా మొత్తాలను చెల్లించినట్లు పేర్కొంది. మరోవైపు, క్లెయిమ్‌లను తిరస్కరించినప్పుడు లేదా చెల్లింపు మొత్తాన్ని తగ్గించినప్పుడు అందుకు సంబంధించిన నిర్దిష్ట పాలసీ నిబంధనలను వినియోగదారులకు వివరించలేదని ఐఆర్‌డీఏఐ గుర్తించింది. దీంతో తమ క్లెయిమ్‌లు ఎందుకు తిరస్కరణకు గురయ్యాయో తెలుసుకోవడంతో పాటు, ఆ నిర్ణయాలను సవాలు చేసే అవకాశం పాలసీదారులకు లేకుండా పోయిందని అభిప్రాయపడింది. ఈ ఉల్లంఘనలకు సంబంధించి రూ.1 కోటి జరిమానా కోవిడ్ క్లెయిమ్‌ల తిరస్కరణకు, మరో రూ.1 కోటి పాలసీ నిబంధనలకు విరుద్ధమైన కోతలు, క్లెయిమ్ నిర్ణయాలపై సరైన సమాచారం ఇవ్వకపోవడానికి విధించింది. ఈ జరిమానాను 45 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. అంతేకాకుండా, నెట్‌వర్క్ ఆసుపత్రులతో కుదుర్చుకున్న రాయితీలు ఆసుపత్రి బిల్లుల్లో చూపించకపోవడంపై హెచ్చరించింది. ఇకపై క్లెయిమ్ సెటిల్‌మెంట్ లేఖల్లో ఆమోదించిన మొత్తం, తిరస్కరించిన మొత్తం, చెల్లింపునకు అర్హత లేని ఖర్చులు, రాయితీలు, బీమా మొత్తంలో తగ్గింపులను విడివిడిగా పేర్కొనాలని స్పష్టం చేసింది. ఉత్తర్వులను కంపెనీ బోర్డు ముందు ఉంచి, 90 రోజుల్లోగా చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ జరిమానాపై అందుబాటులో ఉన్న తదుపరి చర్యలను పరిశీలిస్తున్నట్లు స్టార్ హెల్త్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించింది.

ఎఫ్‌బీఐ క్రైమ్ డేటాబేస్‌పై సైబర్ దాడి కలకలం

అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) సైబర్ భద్రతా వ్యవస్థలపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా నేర పరిశోధనలు, అరెస్టు వారెంట్లు, నిందితుల గుర్తింపు వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని భద్రపరిచే ఎఫ్‌బీఐ కీలక విభాగం 'నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్' (ఎన్‌సీఐసీ)లోకి హ్యాకర్లు చొరబడినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ఉద్యోగ నియామకాల పోర్టల్‌పై జరిగిన దాడి తర్వాత, తాజాగా కీలక డేటాబేస్ లక్ష్యంగా మారడం అమెరికా ప్రభుత్వ డిజిటల్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

పోలీసు వ్యవస్థకు కీలకంగా ఎన్‌సీఐసీ

1967లో ఏర్పాటైన ఎన్‌సీఐసీని ఎఫ్‌బీఐలోని క్రిమినల్ జస్టిస్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (సీజేఐఎస్) విభాగం నిర్వహిస్తోంది. అమెరికాలోని 50 రాష్ట్రాలు, సమాఖ్య, స్థానిక, చట్ట అమలు సంస్థలతో పాటు అనుమతి పొందిన కొన్ని విదేశీ ఏజెన్సీలు దీన్ని వినియోగిస్తాయి. పెండింగ్ అరెస్టు వారెంట్లు, పరారీలో ఉన్న నేరస్థులు, అదృశ్యమైన వ్యక్తులు, దొంగిలించిన వాహనాలు, ఆయుధాల రికార్డులతో పాటు ఉగ్రవాద ముప్పుల గుర్తింపునకు ఇది కీలక ఆధారం. ఈ డేటాబేస్‌లోకి అనధికారికంగా ప్రవేశిస్తే నేర పరిశోధనల గోప్యత, క్షేత్రస్థాయి పోలీసు కార్యకలాపాల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉంది.



సెప్టెంబరు ఘటన.. తాజా దర్యాప్తు

గత సెప్టెంబరు 23న ఎఫ్‌బీఐకి చెందిన టఎఐయశీఎం.స్రశీజ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగినట్లు సంస్థ అధికారికంగా ధ్రువీకరించింది. అందులో దరఖాస్తుదారుల వ్యక్తిగత సమాచారానికి ముప్పు ఏర్పడినట్లు అప్పట్లో ప్రకటించింది. అయితే, సెప్టెంబరు ఘటనకు, తాజా ఎన్‌సీఐసీ దాడికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఎలాంటి నిర్ధారణ లేదు. సీఎన్ఎన్, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ వార్తా సంస్థల నివేదికల ప్రకారం ఎఫ్‌బీఐ ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు ముమ్మరం చేసింది. అయితే, ఈ ఘటనపై ఎఫ్‌బీఐ నుంచి ఇంకా అధికారిక బహిరంగ ప్రకటన వెలువడలేదు. హ్యాకర్లు వ్యవస్థలోకి ఏ మేరకు చొరబడ్డారు? డేటాను తస్కరించారా? పోలీసు సేవలకు అంతరాయం కలిగిందా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

టీమిండియా బ్యాటర్ల అరుదైన ఫీట్..
94 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి!

న్యూజిలాండ్‌తో టెస్టులో భారత బ్యాటర్ల అరుదైన రికార్డు

విదేశీ గడ్డపై తొలిసారి టాప్-5 బ్యాటర్లందరి నుంచీ 50కి పైగా రన్స్

సెంచరీతో మెరిసిన కేఎల్ రాహుల్, 98 పరుగుల వద్ద ఔటైన కెప్టెన్ గిల్

రాహుల్, జైస్వాల్, పడిక్కల్, గిల్, పంత్ అందరూ హాఫ్ సెంచరీ మార్క్ దాటిన వైనం



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా వెల్లింగ్‌టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో టీమిండియా బ్యాటర్లు పరుగుల వరద పారించారు. తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్ లో భారత టాప్-5 బ్యాటర్లు అందరూ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టించారు. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇది ఐదోసారి కాగా, విదేశీ గడ్డపై ఇలాంటి ఘనత సాధించడం మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం. 94 ఏళ్ల భారత టెస్ట్ చరిత్రలో ఏ పర్యటనలోనూ ఈ ఫీట్ నమోదు కాలేదు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌ను 368 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్, మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 486 పరుగుల భారీ స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో భారత బ్యాటింగ్ లైనప్ అద్భుతంగా రాణించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (85), కేఎల్ రాహుల్ (136) తొలి వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత వచ్చిన దేవదత్ పడిక్కల్ (80) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (98) తృటిలో సెంచరీ చేజార్చుకుని నిరాశగా వెనుదిరిగాడు. చివర్లో రిషభ్ పంత్ కూడా దూకుడుగా ఆడి 62 బంతుల్లో 55 పరుగులతో అజేయంగా నిలిచాడు.

కేఎల్ రాహుల్ రికార్డుల మోత

ఈ మ్యాచ్‌లో అద్భుత శతకంతో మెరిసిన కేఎల్ రాహుల్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్ గడ్డపై తన తొలి టెస్ట్ ఇన్నింగ్స్‌లోనే సెంచరీ సాధించిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు. గతంలో 1976లో సునీల్ గవాస్కర్ (116), సురీందర్ అమర్‌నాథ్ (124) ఈ ఘనత సాధించారు. అంతేకాకుండా, అన్ని సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లోనూ టెస్ట్ సెంచరీ చేసిన ఐదో భారత క్రికెటర్‌గా రాహుల్ నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో రాహుల్.. జైస్వాల్‌తో కలిసి 130 పరుగులు, పడిక్కల్‌తో కలిసి 165 పరుగుల కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఈ ప్రదర్శనతో టీమిండియా ప్రస్తుతం 118 పరుగుల ఆధిక్యంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది.

స్పోర్ట్స్

డబ్ల్యూటీసీలో సరికొత్త చరిత్ర:
3000 పరుగులతో గిల్ సరికొత్త రికార్డు..
వెంటే పంత్!

డబ్ల్యూటీసీలో 3,000 పరుగులు సాధించిన తొలి భారతీయుడిగా గిల్

98 పరుగుల వద్ద ఔటై సెంచరీ చేజార్చుకున్న భారత కెప్టెన్

3,000 పరుగుల మార్కును దాటిన రెండో భారత బ్యాటర్‌గా రిషబ్ పంత్

ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి వికెట్ కీపర్‌గా పంత్ రికార్డు

136 పరుగులతో సేనా దేశాల్లో సెంచరీలు పూర్తి చేసిన తొలి ఓపెనర్‌గా రాహుల్



భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో 3,000 పరుగుల మైలురాయిని అందుకున్న మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆటలో గిల్ ఈ ఘనత సాధించాడు. దూకుడుగా ఆడి 98 పరుగులు చేసిన అతడు.. గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో ఈ రికార్డును చేరుకున్నాడు. అయితే కేవలం రెండు పరుగుల తేడాతో సెంచరీని చేజార్చుకున్నాడు. గిల్ రికార్డు సాధించిన కాసేపటికే స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా ఇదే మైలురాయిని అధిగమించాడు. డబ్ల్యూటీసీలో 3,000 పరుగులు పూర్తి చేసిన రెండో భారత బ్యాటర్‌గా పంత్ నిలిచాడు. అంతేకాకుండా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి వికెట్ కీపర్‌గా సరికొత్త చరిత్ర లిఖించాడు. 123వ ఓవర్‌లో బౌండరీ బాది తన 22వ టెస్ట్ హాఫ్ సెంచరీతో పాటు ఈ రికార్డును అందుకున్నాడు. వీరిద్దరి ఘనతపై బీసీసీఐ 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ బౌలర్లపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్ 136 పరుగులతో భారీ సెంచరీ బాదాడు. తద్వారా సేనా (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలన్నింటిలోనూ టెస్ట్ సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా చరిత్రకెక్కాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ 85, దేవదత్ పడిక్కల్ 80 పరుగులు చేశారు. విదేశీ గడ్డపై జరిగిన ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్‌కు చెందిన టాప్-5 బ్యాటర్లందరూ 50కి పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్లకు 486 పరుగులు చేసి, 118 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఊహించని నిర్ణయం: ధోనీ రిటైర్మెంట్‌పై జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటించిన ఎంఎస్ ధోనీ

రాబోయే 2027 సీజన్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్ మెంటార్‌గా కొత్త ప్రయాణం

ధోనీ వీడ్కోలు నిర్ణయం తనను ఆశ్చర్యపరిచిందన్న హెడ్ కోచ్ జహీర్ ఖాన్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఐపీఎల్‌లో ఆటగాడిగా తన ప్రయాణానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుతో సుదీర్ఘ అనుబంధం ఉన్న ధోనీ, ప్లేయర్‌గా రిటైర్మెంట్ తీసుకుని 2027 సీజన్ నుంచి జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ అనూహ్య నిర్ణయంపై సీఎస్‌కే హెడ్ కోచ్ జహీర్ ఖాన్ స్పందిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం వ్యక్తిగతంగా తనను ఆశ్చర్యానికి గురిచేసిందని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. అయితే ఏ సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలో ధోనీకి బాగా తెలుసని చెప్పాడు. పిక్క కండరాల గాయం కారణంగా ధోనీ 2026 ఐపీఎల్ సీజన్‌కు పూర్తిగా దూరమయ్యాడు. అతడు చివరిసారిగా 2025 సీజన్‌లో మైదానంలో కనిపించాడు. నవంబర్ 17న ప్లేయర్ రిటెన్షన్ జాబితా విడుదలైన సమయంలో ధోనీని మెంటార్‌గా నియమిస్తున్నట్లు సీఎస్‌కే యాజమాన్యం ప్రకటించింది. 2008 నుంచి 19 సీజన్ల పాటు ఐపీఎల్‌లో కొనసాగిన ధోనీ, మొత్తం 278 మ్యాచ్‌లలో 5,439 పరుగులు సాధించాడు. కెప్టెన్‌గా సీఎస్‌కే జట్టుకు 5 ఐపీఎల్ టైటిళ్లు, 2 ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీలను అందించాడు. ఆటగాడిగా బరిలోకి దిగకపోయినా, రాబోయే సీజన్లలో మెంటార్‌గా అతడు ఇచ్చే సూచనలు జట్టుకు కొండంత బలాన్నిస్తాయని యాజమాన్యం భావిస్తోంది.